## పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయం



**బాపట్ల – నవభూమి :** సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ కొనియాడారు. పోలీస్ శాఖకు 34 సంవత్సరాలపాటు విశేష సేవలను అందించి పదవి విరమణ పొందిన ఏఎస్ఐ 2729 దాసరి సుబ్రహ్మణ్యంను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వీసీ హాల్ నందు అడిషనల్ ఎస్పీ పూలమాల వేసి దుశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. దాసరి సుబ్రహ్మణ్యం 1990 సంవత్సరంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్ గా నియమితులయ్యారు. 2005లో ఏఆర్ విభాగం నుండి సివిల్ కు కన్వర్షన్ అయినారు. సిఐడి, కోస్టల్ సెక్యూరిటీ ఫోర్స్ లతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు పదోన్నతులు పొంది ప్రస్తుతం బాపట్ల స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వహిస్తున్నారు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు చేసిన సేవలకు గాను ప్రభుత్వము నుండి మొత్తం 120 రివార్డులు, సేవ పథకం అందుకున్నాడు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఏఎస్ఐ 2729 దాసరి సుబ్రహ్మణ్యం అతడి సతీమణి లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖలో 34 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించి ఏఎస్ఐ స్థాయిలో పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ తరువాత శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు. ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, ఎస్ఐ ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో జరిగే రాజధాని పునః నిర్మాణ కార్యక్రమం విజయవంతం చేద్దాం





**దెందులూరు ఏప్రిల్ 30 నవభూమి** తెలుగు దేశం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమంతో పాటు దేశ ప్రజలందరూ గర్వించే విధంగా ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అయిన అమరావతి పునః నిర్మాణానికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ , ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకున్నారని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు.అమరావతి లో జరుగు రాజధాని పునః నిర్మాణం కార్యక్రమానికి విచేయుచున్న పీఎం మోడీ సభ కార్యక్రమ%శీ% విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ దెందులూరు మండలం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమవరప్పాడు బ్యాంకు ప్రెసిడెంట్ మాగంటి నాని , టిడిపి యువ నేత మాగంటి గిరి, పోతునూరు సాగర సంగం బ్యాంక్ అధ్యక్షులు బొడ్డేటి మోహన్ , గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు , టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ, సాగు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము, టిడిపి నేత ఏనుగు కేబుల్ శీను, బజారు గణేషు, యువనేత బొర్రా చందు, మాజీ ఎంపీటీసీ క్వలంటీ భవాని ప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొనడం పాల్గొని మోడీ సభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు

## కొవ్వలిలో పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర నాలుగోవ తేదీ నుండి



**దెందులూరు ఏప్రిల్ 30 నవభూమి** మండలంలోని పేరుపొందిన చల్లని తల్లిగా పంటలు సమృద్ధిగా పండించే భూమాతగా పేరుపొందిన దెందులూరు మండలం కొవ్వలి గ్రామపంచాయతీ పరిధిలోని దెందులూరు జాతీయ రహదారి కి వెళ్లే రోడ్డులో ఉన్న గ్రామ దేవత చల్లని తల్లిగా పేరుపొందిన పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మే 4వ తేదీన అంగరంగ వైభవంగా కొవ్వలి గ్రామంలో నిర్వహిస్తున్నామని పుంతలో ముసలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కొవ్వలి గ్రామ ప్రముఖులు ఆలపాటి రామకృష్ణ తెలిపారు. ఈ ఉత్సవాలకు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటారని నాలుగో తేదీ ఉదయం 11 గంటల నుండి పుంతలో ముసలమ్మ తల్లి ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలపాటి రామకృష్ణ తెలిపారు

## రాజధాని పునః నిర్మాణ కార్యక్రమ విజయవంతం చేద్దాం

### సానిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు యలమర్తి శీను బాబు పిలుపు పిలుపు

**దెందులూరు ఏప్రిల్ 30 నవభూమి** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అయిన అమరావతి పునః నిర్మాణానికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ లు కృషి చేస్తున్నారని సాని గూడెం గ్రామ మాజీ సర్పంచ్, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు యలమర్తి శీను బాబు, దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు.అమరావతి లో జరుగు రాజధాని పునః నిర్మాణం కార్యక్రమానికి విచేయుచున్న పీఎం మోడీ సభ కార్యక్రమ%శీ% విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సార్ గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు, దెందులూరు మండలం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొనడం పాల్గొని మోడీ సభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు



# ఆడిట్ సేవలు అమోఘం

◆ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ర్యాలీ ◆ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసిన జర్నలిస్టులు

**అనంతపురం ఏప్రిల్ 30 నవభూమి** అనంత కరవు నివారణ లో ఆర్ డీటీ కృషి ఎనలేనిది అని... కరవు కాలం లో పేదల కడుపు నింపిన ఆర్ డీటీ కి తిరిగి విదేశీ నిధులు వచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేరువ తీలుకోవాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. అనంతపురంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఫాదర్ విగ్రహం ముందు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ లోని కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా విద్య, వైద్య, వ్యవసాయ, రంగాలలో పేదల అభ్యున్నతికి ఆర్డిటి విశేష కృషి చేసిందని చెప్పారు. జిల్లాలో లక్షల మంది బడుగు బలహీన వర్గాల వారికి ఇల్లు నిర్మించడంతోపాటు చదువు, క్రీడలలో ప్రోత్సహిస్తూ వారి ఎదుగుదలకు తోడ్పడుతోందన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు భోగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్డిటికీ నిధుల విషయంలో తక్షణమే కూటమి సర్కారు స్పందించాలని ప్రధాని మోడీ దృష్టికి విషయం తీసుకెళ్లాలని కోరారు. ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ ప్రాంత వాసులపై ఉందని చెప్పారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జగదీష్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కేపీ కుమార్ మాట్లాడుతూ ఫాదర్ ఫెర్రర్ ఆశయాలు కొనసాగిస్తూ జిల్లాలో పేదలకు సేవలు చేస్తున్న ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. విదేశీ నిధులు యధావిధిగా ఆర్డిటికీ అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే కౌన్సిల్ సభ్యులు కే రామచంద్ర, ట్రజరర్ చౌడప్ప, జిల్లా సభ్యులు అక్కులప్ప, భూమిరెడ్డి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డానియల్ ఫోటోగ్రాఫర్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు ఆనంద్ వర్ధన్ శేషాద్రి శేఖర్ బన్నీలాల్, రాజశేఖర్, వెంకటరెడ్డి, సాయి, భారత్ తదితరులు పాల్గొన్నారు.





### నిట్టూరు గ్రామస్తులు

# కలిసికట్టుగా, స్వేచ్ఛగా జీవించాలి




**అనంతపురం, ఏప్రిల్ 30 నవభూమి** నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా, శాంతియుతంగా జీవించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. బుధవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, తదితరులు పర్యటించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల జిల్లాలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని అక్కడ పౌరహక్కుల దినోత్సవం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల అధికారులు, పోలీసు వారు పాల్గొంటారన్నారు. గ్రామంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి అనేది నేరుగా మాట్లాడుకోవాల్సిన అంశమని, రాజ్యాంగం చెప్పినటువంటిది గ్రామగ్రామాన, వార్డుల్లో అదే జరుగుతోందా, అలా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పోలీస్ స్టేషన్ వారిగా వివరాలు సేకరించాలని సోషల్ వెల్ఫేర్ డిడి ని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ వారిగా, మండల వారీగా కేసుల వివరాలు సేకరించి ఏ మండలంలో ఎక్కువ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయో ఆ మండలానికి తాను, జిల్లా ఎస్పీ వెళ్లడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామానికి వెళ్లి ఎందువల్ల అక్కడ గొడవలు జరుగుతున్నాయనేది మాట్లాడుకుందామని, గ్రామంలో రచ్చబండపై తాము కూర్చుంటామని, అధికారికంగా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే తాము చేస్తామని, లేదా పెద్దవాళ్లు మాట్లాడుకోగలిగి సమస్యలు పరిష్కరించుకుంటారా అంటే అది చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకుందన్నారు. ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటిక ఉండాలన్నారు. గ్రామంలో వివిధ కులాల నమ్మకాలను గౌరవిస్తూ స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడం చేయాలని ఆర్డీఓకు సూచించారు. చనిపోయిన వారికి స్మశాన వాటిక లేకపోవడం బాధాకరమని, అలాంటిది జిల్లాలో ఎక్కడ ఉండకూడదని, ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇందుకోసం పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. గ్రామంలో ఎస్సిలు, ఎస్టీ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. గ్రామస్తులు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను తహసిల్దార్ కు అందించాలని, తహసిల్దార్ తనకు అందిస్తారని, ప్రతి ఒక్క అర్జీని చదివి వాటి పరిష్కారంపై అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని, అర్జీలు మళ్ళీ ఈ ఆఫీసులో నమోదై సంబంధిత అధికారికి వెళ్తాయని, వాటిని తప్పనిసరిగా పరిష్కారం చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు భూమి సమస్యలు పరిష్కారం చేద్దామనుకుంటే ఖచ్చితంగా పరిష్కారం చేయగలుగుతారని, భూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇస్తున్నామని, రెవెన్యూ అధికారులు ఆ దిశలోనే పనిచేస్తున్నారన్నారు. వెనుకబడిన కులానికి సంబంధించిన



వారు చదవడానికి ఆర్థిక స్తోమత లేకపోతే వారికి అనంత ఆణిముత్యాలు కార్యక్రమం కింద ఆర్థిక సహాయం అందిస్తామని, నైపుణ్యం ఉన్నవారు ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సెల్ కు ప్రత్యేక డిఎస్పిని నియమించాలని కోరారు. పౌర హక్కులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న మాట్లాడుతూ గ్రామంలో కులమతాలు పాటించకుండా అందరూ కలిసి శాంతిని కాపాడాలన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ఎస్సీ, ఎస్టీలకు సమానంగా పాటించాలని, ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మించాలని, స్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్డీఓ కేశవనాయుడు మాట్లాడుతూ గ్రామంలో కొన్ని భూ సమస్యలు ఉన్నాయని, వాటిని చట్ట ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ తదితరులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని పుష్పలత %ు/శీ% బాలరాజు ఇంటికి వెళ్లి గ్రామంలో ఎన్ని ఏళ్ల నుంచి ఉంటున్నారు, అందరూ కలిసిమెలిసి ఉంటున్నారా, సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని సూచించారు. వారింట్లో మంచినీరు తాగారు. తదనంతరం గ్రామంలోని వీధుల్లో తిరిగారు. గ్రామంలో మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా సిసి డ్రైన్ నిర్మించాలని ఎంపీడీవోను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ ప్లాన్ చూసి ఎవరెవరు రోడ్డును ఆక్రమించుకున్నారు చూసుకుని సర్వే చేసి తొలగించాలని, ఇందుకు అందరూ సహకరించాలన్నారు. ఆ తర్వాత గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ శారద, ఎంపిటిసి శ్రీదేవి, ఎంపీపీ పూజారి గంగాదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటిడబ్ల్యూవో రామాంజనేయులు, డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న, తహసిల్దార్ శేషారెడ్డి, ఎంపీడీవో వాసుదేవ రెడ్డి, వీఆర్వో వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అద్దంకిలో పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

**అద్దంకి, ఏప్రిల్ 30 (నవభూమి)** అద్దంకి పట్టణంలోని 9వ వార్డులో ఇటీవల మరణించిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలను రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. ఘట్టమనేని కోటయ్య, %=వీూ% డాక్టర్ చెన్నుపల్లి శ్రీనివాసరావు మరియు కంచర్ల వాసుల మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కోటయ్య దశదిన కార్యక్రమానికి హాజరైన మంత్రి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, శ్రీనివాసరావు మరియు వాసుల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సుడిగాలి పర్యటన



**అనంతపురం ఏప్రిల్ 30నవభూమి** మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని బుక్కపట్నం గ్రామానికి చెందిన గొర్ల రమాదేవి, గొర్ల చెన్న కృష్ణ, పుత్రిక లక్ష్మి, ప్రవీణ్ కుమార్,వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీర్వదించారు. అలాగే పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని వీరజన్నయ్యపల్లి గ్రామానికి చెందిన మోపురిహరి, మోపురి భవ్య, ల, నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి పల్లె, నూతన గృహప్రవేశంలో వేదమంత్రాలతో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ని పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన గృహప్రవేశానికి హాజరైన పలువురిని మాజీ మంత్రి పల్లె ఎంతో ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## గృహ నిర్మాణ పథకానికి దరఖాస్తు చేసుకోండి

### తహసిల్దార్ గీత ప్రియదర్శని వెల్లడి



**పెద్దకడబూరు ఏప్రిల్ 30 (నవభూమి)** పెద్దకడబూరు మండలంలోనూ మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాలలో అర్హులైన పేదలు గృహ నిర్మాణం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని బుధవారం తహశీల్దార్ గీతా ప్రియదర్శిని తెలిపారు.తహశీల్దార్ కార్యాలయంలో మ ఆమె మాట్లాడుతూ.ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు అందరికీ గృహ నిర్మాణం పథకం కింద 3 సెంట్ల స్థలం ఇచ్చి నిర్మాణం చేపడుతుందన్నారు.అర్హులు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## కొండలరావు పాలెంలో ఘనంగా శ్రీ నాగమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవం





**దెందులూరు ఏప్రిల్ 30 నవభూమి** పాడిపంటలతో గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా చూసే చల్లని తల్లిగా పేరుపొందిన శ్రీ నాగమ్మ తల్లి అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమం దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం కొండలరావుపాలెం శివారు లో అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ నాగమ్మ తల్లి ఆలయ నిర్వాహకులు నీరుకొండ కృష్ణ శ్రీమతి రాధిక, బొబ్బ గోపాలకృష్ణ శ్రీమతి గౌతమి, పాలడుగు వెంకటేశ్వరరావు( నాని) రజిని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పాలడుగు నరసింహారావు, పాలడుగు పెద్దబాబు, కొండపనేని ఉమామహేశ్వరరావు, వీరారెడ్డి, బురుగుపల్లి రామకృష్ణ, సింహాద్రి చంద్ర రావు, బింగు శీను, దేవళ్ల రాజు శేఖర్, శాఖమూరి శ్రీనివాసరావు, తో పాటు పలువురు భక్తులు శ్రీ నాగమ్మ తల్లి అమ్మవారికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ నాగమ్మ అమ్మవారిని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండలరావు పాలెం శ్రీ నాగమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో భారీ అన్నదానం నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## హంపాపురంలో చెక్కభజన కోలాటం కార్యక్రమం

**అనంతపురం ఏప్రిల్ 30నవభూమి** రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో కోలాటం చెక్కభజన కార్యక్రమాన్ని కర్షక్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షులు అయినటువంటి కే రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .నేడు అంతరించిపోతున్న కళలలో చెక్కభజన కోలాటం ఒకటి దానిని నేటి తరంకి అందించాలని సదుద్దేశంతోఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ వారి ఆర్థిక సహకారంతో ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తున్నాము. వీటిని భవిష్యత్ తరాల వాళ్ళు నేర్చుకొని మన సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటారని వారు ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కే రామకృష్ణ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి కోశాధికారి శ్రీలత ,హంపాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు





# మహాకవి శ్రీశ్రీకి సాహితీ నీరాజనం

**బాపట్ల, ఏప్రిల్ 30 (నవభూమి)** తెలుగు సాహితీ ఆకాశంలో ధ్రువతారలా వెలిగిన మహాకవి శ్రీశ్రీ 115వ జయంతి వేడుకలు బాపట్లలో ఘనంగా జరిగాయి. స్థానిక జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షుడు రావూరి నరసింహ వర్మ శ్రీశ్రీ తెలుగు సాహిత్యానికి అందించిన విశిష్టమైన కానుకలను గుర్తు చేశారు. శ్రీశ్రీ ఒక కొత్త సాహిత్య విప్లవాన్ని సృష్టించారని ఆయన కొనియాడారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త అబ్దుల్ ఖాదర్ జీలాని మాట్లాడుతూ, శ్రీశ్రీ తన కవితా శక్తితో "ఈ శతాబ్దం నాది" అని సగర్వంగా ప్రకటించారని అన్నారు. ఆయన రచించిన "మహాప్రస్థానం" అనేకమంది కవులకు స్ఫూర్తినిచ్చిందని ఆయన ఉద్ఘాటించారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ, కష్టజీవుల పక్షాన నిలిచిన కవిగా శ్రీశ్రీని అభివర్ణించారు. ఆయన కవిత్వాన్ని గొప్పగా నిర్వచించారు. సంస్థ సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ, శ్రీశ్రీ అభ్యుదయ, విప్లవ రచయితల సంఘాలకు అధ్యక్షుడిగా తనదైన ముద్ర వేశారని తెలిపారు. కోశాధికారి ఆదం షఫీ శ్రీశ్రీ సినీ సాహిత్యానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన దాదాపు 280 చిత్రాలకు 1000కి పైగా పాటలు రాశారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎం. జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు తదితరులు శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీశ్రీ సాహితీ వారసత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని వక్తలు నొక్కి చెప్పారు.

# వైసీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా తలారి శివకుమార్

### బడుగుల నేత జగన్ అనంతకు కృతజ్ఞతలు



**అనంతపురం, ఏప్రిల్ 30 నవభూమి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగుల పక్షపాతి అని వైసిపి బీసీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు తలారి శివకుమార్ అన్నారు. నగరంలోని బోయగిరి చెందిన శివకుమార్ ను వైసీపీ బీసీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పనిచేస్తున్నాడని అభినందించారు. తనకు అప్పగించిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేసి పార్టీ అభ్యున్నతికి పాటుపడతానని తెలిపారు. అనంతపురం నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్మాణానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి నేతృత్వంలో పనిచేస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# పోతునూరులో టిడిపి యువ నేత పి బాలు జన్మదిన వేడుకలు



**దెందులూరు ఏప్రిల్ 30 నవభూమి** తెలుగుదేశం పార్టీ యువనేత పోతునూరు గ్రామానికి చెందిన పి బాలు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ , దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పోతునూరు గ్రామ పార్టీ కార్యదర్శి మండల బీసీ సెల్ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు పోతునూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ యువ నేత పి.బాలు జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. పి బాలుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# శ్రీ సీతారామ ప్రభుత్వ హేమ కళాశాలలో ఓపెన్ జిమ్ నిర్మాణం



**దెందులూరు ఏప్రిల్ 30 నవభూమి** దెందులూరు మండలం గోపన్నపాలెంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ హేమ కళాశాలలో ఓపెన్ జిమ్ నిర్మాణం నిమిత్తం బుధవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగినది దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన తపన ఫౌండేషన్ చైర్మన్ శ్రీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఓపెన్ జిమ్ నిర్మాణం నిమిత్తం కళాశాలకు 5 లక్షల రూపాయలు విరాళాన్ని అందించారు ఈ మొత్తంతో కళాశాలలో ఓపెన్ జిమ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ కాలేజీ అభివృద్ధి కమిటీ సభ్యులు పూజారి శ్రీనివాసరావు. బజార్ గణేష్ , కేబుల్ శ్రీనివాస్ , కొండేటి హనుమంతు ,ఏనుగు అచ్చారావు ,సింహాద్రి సతీష్, మరియు అధ్యాపకులు డాక్టర్ దిలీప్ సొంగ , డాక్టర్ రత్నబాబు నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీ గారపాటి సీతారామాంజనేయ చౌదరిని కళాశాలకు ఐదు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చినందుకు ప్రిన్సిపాల, కమిటీ అభివృద్ధి కమిటీ సభ్యులు కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు అభినందించినారు.

# ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ ఎప్పటికీ యుగపురుషుడే

**దెందులూరు ఏప్రిల్ 30 నవభూమి** తెలుగు ప్రజల గుండెచప్పుడు ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు యుగపురుషుడని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొవ్వలి గ్రామ ప్రముఖులు వెలమాటి మోహనకృష్ణ, టిడిపి గ్రామ అధ్యక్షులు గుత్తా రాజా అన్నారు, బుధవారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్టీఆర్ విగ్రహంపై రేకుల షెడ్డు, విగ్రహం చుట్టూ నూతన రంగులతో ఏర్పాటుచేసిన షెడ్డును టిడిపి నాయకులు మాయి ఎంపీపీ పప్పల సుశీల జనార్ధన్ రావు, టిడిపి సీనియర్ నాయకులు కస్తుర్తి రామకృష్ణ, విజయ్, పలువురు టిడిపి నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూటమి సభ్యులు కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



# ఆర్డీటీ సేవలు ఆగకుండా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు

- జిల్లా ఎమ్మెల్యేలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఆర్టీటీకి ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ అంశం గురించి వివరించిన ఎమ్మెల్యేలు
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి





**అనంతపురం ఏప్రిల్ 30 నవభూమి** అనంతపురం జిల్లాలో విస్తృతంగా సేవలందిస్తున్న ఆర్డీటీ కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్టు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇవాళ జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, పరిటాల సునీత, సురేంద్రబాబు, బండారు శ్రావణిలతో కలిసి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లారు. విజయవాడలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో ఆర్డిటి సంస్థ అంశంపై ఎమ్మెల్యేలతో కలిసి వినతిపత్రం అందించారు. ఆర్డీటీ అందిస్తున్న సేవలు, ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాకపోవడం వల్ల కలుగుతున్న ఇబ్బందుల గురించి ఎమ్మెల్యేలు వివరించారు. కచ్చితంగా దీనిపై కేంద్రంతో మాట్లాడుతామని ఒ?కలేఖ కూడా రాస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఆర్డీటీ సంస్థకు ఎలాంటి ఇబ్బంది రానివ్వమన్న అంశాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి ఢిల్లీకి కూడా వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించినట్టు తెలిపారు. జిల్లాకు వరంగా ఉన్న ఆర్డీటీ సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ విషయంలో ఇంత సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

### అమూల్యమైన సేవలు అందించే వారికి

# మంచి గుర్తింపు:కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం. ఏప్రిల్ 30(.నవభూమి ప్రతినిధి)** విధుల నిర్వహణలో . అమూల్యమైన సేవలందించే అధికారు లకు ప్రజలలో మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు., బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు మామిడికుదురు మం డల తహసిల్దార్ ఎదురువాడ వెంకట సుబ్రహ్మణ్యాచారికి జిల్లా కలెక్టర్ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు, అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విద్యా సముపార్ధనతో ప్రభుత్వ కొలువు సాధించి ప్రభుత్వ పరిపాలనలో కీలక మైన రెవెన్యూ విభాగంలో అమూల్యమైన సేవలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అత్యంత బాధ్యతగా సున్నిత మన స్తత్వం ఆత్మస్థైర్యం మంచి తనం సేవా గుణంతో విరామ మెరుగని సారధివై విజయా లకు మూల వారధిగా విలువలకు ప్రతిరూపమై 36 సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేసి పలువురు మన్ననలు పొందారన్నారు విశ్రాంత జీవితం సుఖ సంతో షాలతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. డిఆర్ఓ బి ఎల్ ఎన్ రాజకు మారి మాట్లాడుతూ ప్రభు త్వంలో బాధ్యతాయుతంగా ఉద్యోగంలో పనిచేసినప్పుడు జీవితంలో ఎంతో సంతృప్తిని కలుగ జేస్తుందన్నారు. విశ్రాం త జీవితం ఆయురారోగ్యాల తో సుఖ సంతోషంగా గడపా లని ఆమె ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన తాహసిల్దార్ సుబ్రహ్మణ్యచారి మాట్లాడుతూ1986 లో టైపిస్టుగా ఉద్యోగంలో ప్రవేశించి కృష్ణా జిల్లాలో సీనియర్ అసిస్టెంట్, ఉప తాహసిల్దార్ గా పనిచేసి 2018 సంవత్సరంలో పదో న్నతి పై రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల తాహసిల్దారుగా బాధ్యతలు స్వీకరిం చానన్నారు 2019 వ సంవత్సరంలో రంపచోడ వరం సబ్ కలెక్టర్ కార్యా లయంలో ఈవోగా పని చేశానని 2024 సంవత్సరం లో సాధారణ ఎన్నికల బదిలీల నేపథ్యంలో పూర్వపు పశ్చిమగోదావరి జిల్లా ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి తాహసిల్దారుగా విధులు నిర్వర్తించానన్నారు సాధారణ ఎన్నికలు ముగిసిన అనంత రం బదిలీల్లో భాగంగా మా మిడికుదురు మండలానికి తాహసిల్దార్ గా రావడం జరిగిందన్నారు స్థానిక కలెక్టరేట్ నందు ఉద్యోగ పదవీ విరమణ పొందిన తాహసిల్దార్ ఎదురువాడ వెంకట సుబ్రహ్మణ్యాచారి దంపతులను జిల్లా కలెక్టర్ డిఆర్ఓ మరియు ఏవో విశ్వేశ్వరరావు లు జ్ఞాపికలు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

### సీఎం పర్యటనతో

# మారనున్న ఆత్మకూరు రూపురేఖలు

- ఆత్మకూరు నుంచే రాష్ట్రవ్యాప్తంగా 50 పారిశ్రామికవాడలకు శ్రీకారం చుట్టునున్న సీఎం
- పారిశ్రామిక ప్రగతే లక్ష్యంగా ఆత్మకూరు ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవం
- పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ఆత్మకూరు నవభూమి, ఏప్రిల్ 30 :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనతో ఆత్మకూరు నియోజకవర్గ భవిష్యత్, రూపురేఖలు మారనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో సీఎం ఆత్మకూరు పర్యటనపై మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండోసారి ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటనకు రావడం చాలా సంతోషంగా వుందన్నారు. మొదటిసారి ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల నిమిత్తం సోమశిల పర్యటనకు వచ్చారని, నేడు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఆత్మకూరు నుంచే శ్రీకారం చుట్టడం ఆత్మకూరుకు గర్వకారణమన్నారు. నారంపేట వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 173 ఎకరాల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులో రోడ్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసి భూమిని అభివృద్ధి చేశామని, సీఎం ఈ ప్రాంతాన్ని సందర్శించి ఎం ఎస్ ఎం ఈ పార్క్ పైలాన్ ఆవిష్కరించి ప్రారంభిస్తారని తెలిపారు. ఇక్కడి నుంచే రాష్ట్రవ్యాప్తంగా 50 పారిశ్రామికవాడలను సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తారని మంత్రి చెప్పారు. ఆత్మకూరు ప్రాంతంలో నారంపేట ఎపిఐఐసి పార్కు ఏర్పాటుతో భారీగా పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఏర్పాటుకానున్నట్లు మంత్రి చెప్పారు. ప్రతి కుటుంబంలో ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే లక్ష్యంగా 2047 ప్రణాళికను సీఎం రూపొందించినట్లు చెప్పారు. మెట్టప్రాంత యువత భవిష్యత్, ఉపాధి ఉద్యోగాలకు ఈ పారిశ్రామికవాడ బాటలు వేస్తుందని మంత్రి ఆకాంక్షించారు. గురువారం ఉదయం షెడ్యూల్ ప్రకారం ఉదయం 11:30 కు ఆత్మకూరు లోని బాలికల గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు సీఎం చేరుకుంటారని, అక్కడ ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారని మంత్రి చెప్పారు. అనంతరం 11:50 కు నెల్లూరుపాలెం కు చేరుకుని ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, గిరిజనుల సమస్యలు తెలుసుకుంటారన్నారు. 12:10 నుండి 12:30 వరకు నెల్లూరుపాలెం గ్రామం లోని బిల్డింగ్ వర్కర్స్ తో ముఖాముఖిగా మాట్లాడతారన్నారు. అనంతరం 12:35 కు నారంపేట ఏపిఐఐసికు చేరుకుని ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం 1:30 నుండి 3:00 వరకు ప్రజావేదికలో స్థానికులతో ముఖాముఖిలో పాల్గొంటారన్నారు. అనంతరం 3:05 కు టిడ్కోగ్రౌండ్ కు చేరుకుని 4:35 వరకు పార్టీ క్యాడర్ తో మాట్లాడిన అనంతరం 4:40 కు హెలిప్యాడ్ కు చేరుకుని 5:45 కు ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారని ముఖ్యమంత్రి పర్యటన వివరాలను మంత్రి వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

# వైసీపీ చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు టిడిపిలో చేరిక

**బాపట్ల - నవభూమి :**తన మీద టిడిపి అవిశ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యంలో వైసీపీకి చెందిన చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు బుధవారం అధికార పార్టీలో చేరిపోయారు.టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమక్షంలో ఆయన టిడిపి కండువా కప్పుకున్నారు. శ్రీనివాసరావును వారు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



# పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో25% ఉచిత సీట్లు

**పుల్లలచెరువు** పుల్లలచెరువు మండలంలోనీ విద్యార్థి తల్లిదండ్రులకు మండల విద్యా శాఖ అధికారులు సమాచారం.ప్రైవేటు పాఠశాలలో అర్హత కలిగిన పేద విద్యార్థులకు 25% ఉచితంగా సీట్లు మంజూరు చేపడతాయని మండల విద్యాశాఖ అధికారులు శామ్యూల్ జాన్ మరియు ఇందిరా ప్రసాద్ తెలియజేశారు.అర్హత కలిగిన 5 సంవత్సరాలు నిండి 1వ తరగతిలో చేరబోయే విద్యార్థులు ఆన్లైన్ నందు మే నెల రెండవ తేదీ నుండి రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు.ఇంకా ఏమైనా వివరాలు కావాలంటే విద్యా శాఖ అధికారులు సంప్రదించాలని తెలిపారు.వెబ్సైట్ వివరాలు %ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ

# సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా టి.మోహన్ రాజు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా టి.మోహన్ రాజు పదవి బాధ్యతలు చేపట్టారు. టీ.మోహన్ రాజు బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుండి డివిజనల్ పౌర సంబంధాల అధికారి గా పనిచేస్తూ రెండు సంవత్సరాలు బాపట్ల జిల్లాలో పనిచేశారు. అనంతరం 2024 సంవత్సరం జనవరిలో జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పై నెల్లూరు జిల్లాకు వెళ్లారు. నవంబర్ మాసంలో డిప్యూటేషన్ పై జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాపట్ల జిల్లాకు ప్రభుత్వం నియమించడం జరిగింది. తిరిగి బాపట్ల జిల్లా సమాచారశాఖకు పూర్తి ఆదనపు భాధ్యతల పై అసిస్టెంట్ డైరెక్టర్ గా ప్రభుత్వనియ మించడంజరిగింది. జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయంలో బుధవారం సాయంత్రం పదవీ బాధ్యతలను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ డైరెక్టర్ కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ సహాయకులు పద్మావతి, జూనియర్ సహాయకులు రవి , సుభాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు .

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వేగేశన



**బాపట్ల నవభూమి :** బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన మల్లిబోయిన గోపి తమ్ముడి వివాహ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువులు వరులు సుధాకర్ – నవీన లను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,నక్కల వీర రాఘవయ్య,పరమేశ్వరావు,వందనం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చెరువును వెంటనే బాగు చేయాలి



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని రెండవ వార్డు నందు మన ఎమ్మెల్యే – మన వార్డు పర్యటనలో భాగంగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ వాడుకలో లేని పురపాలక సంఘం చెరువును పరిశీలించిన ఆయన ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వెంటనే బాగు చేయాలని ఆదేశించారు. శాసనసభ్యుల ఆదేశాల అనుసరించి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం, చెరువును బాగు చేయు పనులను ప్రారంభించియున్నారు. ఈ విషయమై మునిసిపల్ ఇంజనీరు ఎస్.ఎస్.కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరలో చెరువు స్థలమును బాగు చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. మున్సిపల్ అసిస్టెంట్ జి ప్రసాద్ ఈ పనులను దగ్గర నుండి పర్యవేక్షించారు.

# మే 6న శతకం పట్టు వద్ద అమ్మవారి కొలువు



**మాడుగుల ఏప్రిల్ 30 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం జూన్ 3న నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు మాట్లాడుతూ జూన్ 3 న అమ్మవారి జాతర నిర్వహించనున్న నేపథ్యం లో మే 6 వ తేదీన అమ్మవారి శతకం పట్టు వద్ద కొలువు ఏర్పాటు చేస్తున్నట్లు మంగళవారం ఆయన తెలిపారు. మే 1 వ తేదీన ఉదయం 7:45 నిమిషాలకు శతకం పట్టు వద్ద ముహూర్తపు రాట , 4 వ తేది రాత్రి 7 గంటలకు చాటింపు వేసి , మే 6 న ఉదయం శతకం పట్టు వద్ద కొలువు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాసరావు , దంగేటి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల జోలికివస్తే కఠినచర్యలు

**కాశినాయన (నవభూమి) :** ఎవరైనా ఏస్థాయి లో ఉన్నవారైనా ప్రభుత్వ భూముల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన హెచ్చ రించారు. .మంగళవారం నర్సాపురం తహసీల్దారు కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ నాయనపల్లె కొండ పోరంబోకు భూముల ఆక్రమణపై విచారణ వేగవంతంగా సాగుతోందన్నారు. 40 బ్లాకులుగా విభజించి విచా రణ చేస్తున్నామని దాదాపు 294 ఎకరాలు ఆక్రమిం చినట్లు నిర్ధారణకు వచ్చామన్నారు. ఇక్కడ సాగుచేస్తున్న వారికి ఎలాంటి రికార్డులు లేవని కొంతమంది ఆర్మీ పట్టాలు ఉన్నాయని, పాతపట్టాలు ఉన్నాయంటూ ప్రచారం చేస్తున్న ట్లు తెలిసిందని అదంతా ఉత్తదేనన్నారు. జలకళ బోర్లు నాయనపల్లె ప్రభుత్వ భూముల్లో వేసినట్లు గుర్తించామని అవి ఎక్కడ మంజూరయ్యాయి ఎక్కడ తవ్వించారు అన్న విషయాలను సమగ్రంగా తేలుస్తామన్నారు. రెండు కరెంట్ సర్వీసులు మంజూరు చేయించుకొని 19 మోటార్లు నడు స్తున్నట్లు ట్రాన్సకో అధికారులు తెలి పారన్నారు. వాటన్నిం టికి ఎవరెవరు సహకరించారు అన్న విషయాలపై ఆరాతీసు _న్నామని సమగ్ర వివరాలతో త్వరలో కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. ఈకార్యక్ర మంలో తహసీల్దారు వెంకటసుబ్బ య్య, డీటీ రవిశంకర్ ఆర్ఐ అమర్‌నాద్‌రెడ్డి, గ్రామ సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## మాడుగుల కానిస్టెన్సీ విజన్‌పై ప్రత్యేక అధికారి సమీక్ష



**మాడుగుల ఏప్రిల్ 30 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం మాడుగుల కనిస్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ పై మండల ప్రత్యేక అధికారి కె.ఎమ్.నాయుడు ఆధ్వర్యం లో మండల లోని సచివాలయ ఉద్యోగుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీపోర్ లో భాగంగా దారిద్ర్య రేఖ కు దిగువున్న అట్టడుగు వర్గాల వారికి మార్గనిర్దేశం చేయడానికి మార్గ దర్శులను గుర్తించడం వంటి వాటిపై అవగాహన కల్పించారు.అనంతరం ప్రతి రోజూ హాజరు సక్రమంగా నమోదు చేయడం వంటి అంశాలపై సమీక్ష జరిపారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కె.అప్పారావు , ఎంపీపీ వెంకట రాజారాం సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి ఆస్ట్రేలియాలో ఘన స్వాగతం



**అనంతపురం ఏప్రిల్ 30నవభూమి** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్.ఆర్.ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ గ్లోబల్ ఔట్‌రిచ్ కార్యక్రమాల్లో భాగంగా ఏప్రిల్ 30న సిడ్నీ నగరానికి చేరుకున్నారు.విదేశీ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలో చేరుకున్న ఆయనకు సిడ్నీ ఎర్పోర్ట్ లో ఆస్ట్రేలియా వైఎస్సార్సీపీ కన్వీనర్ చింతలచెరు సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో ప్రముఖ నాయకులు లంకెల రాజశేఖర్ రెడ్డి, యెల్ల అమరనాథ్, గొల్లపల్లి చంద్రమౌళి రెడ్డి, కె.ఎల్. ఉమేశ్, మురారిచింతల పెద్దిరెడ్డి, వుమ్మడి మనోహర్, గాయం శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, వరడి రాజేందర్, విజయ్, దేవశేఖర్ మరియు బొమ్మక శివా రెడ్డి ఆధ్వర్యంలో హృదయపూర్వకంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ "ప్రవాస వైఎస్సార్సీపీ కుటుంబం నుండి ఇలా ఘనమైన స్వాగతం పొందటం నాకు గర్వకారణం. పార్టీని ప్రపంచవ్యాప్తంగా బలోపేతం చేయడం నా బాధ్యత. ప్రతి ఒక్కరి మద్దతుతో 2029లో ప్రజల ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడమే మనందరి లక్ష్యం" అని అన్నారు.ఆస్ట్రేలియాలోని ప్రముఖ నగరాల్లో మే 2 – సిడ్నీ,మే 3 – మెల్బోర్న్,మే 4 – బ్రిస్బేన్ నగరాల్లో మద్దతుదారులతో సమావేశాలునిర్వహించనున్నట్టు వెల్లడించారు.

## భారీ చోరీ.. 117 సవర్ల బంగారం మాయం..



**బాపట్ల – నవభూమి :** బాపట్ల జిల్లా చీరాల లోని పువ్వాడవారి వీధిలో మంగళవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. మంగళ వారం సాయంత్రం ఇంటికి తాళం వేసి ఆస్పత్రికి వెళ్లి. తిరిగొచ్చేసరికి గదిలో కారం చల్లి ఉందని బాధితుడు మువ్వల ఆంజనేయులు తెలిపారు. అనుమానం వచ్చి ఇంట్లో చెక్ చేయగా సెల్ఫ్ లో ఉండాల్సిన 117 సవర్ల బంగారం, రూ.1.65 లక్షల నగదు చోరీకి గురైనట్టు 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు బయటికి వెళ్లే సమయంలో ఓ ఎలక్ట్రిషియన్ ఆ ఇంటల్లో పని చేసినట్టు పోలీసులకు తెలిపారు

## ద్వారకాతిరుమల దేవస్థానానికి లక్ష 116 రూపాయలు విరాళం అందజేసిన రాయపాటి వారి కుటుంబం

**దెందులూరు ఏప్రిల్ 30 నవభూమి** దెందులూరు మండలం పెరుగుగూడం గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు రాయపాటి వెంకటరామారావు తల్లి వారి కుటుంబ సభ్యులు ద్వారకాతిరుమల చిన్న తిరుపతి దేవస్థానం వారికి అన్న దానం పథకానికి విరాళం గా లక్షా నూట పదహారు రూపాయలు విరాళం గా ద్వారకా తిరుమల పుణ్యక్షేత్రం ఆలయ ఈవోకు ఇవ్వడం జరిగిందని కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి కి అమ్మ వార్ల కు నూతన వస్త్రాలను ఇచ్చిన సందర్భాంగ ఆ వెంకటేశ్వర స్వామి అందరినీ చల్లగా కాపాడాలని దాత పెరుగు గూడెం గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు రాయపాటి వెంకటరామారావు కోరారు.



### అద్దంకిలో అభివృద్ధి జోరు

# విద్యుత్, అగ్నిమాపక రంగాలకు భారీ ఊతం

**అద్దంకి, ఏప్రిల్ 30 (నవభూమి)** అద్దంకి పట్టణంలో రానున్న రోజుల్లో కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగనుంది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ గొట్టిపాటి రవికుమార్ బుధవారం పట్టణంలో పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ద్వారకా నగర్, %చీ.న్యా%. కాలనీలలో నూతనంగా నిర్మించనున్న 33/11 కె.వి. సబ్ స్టేషన్లకు, అలాగే సింగరకొండ రోడ్డులో ఏర్పాటు చేయనున్న అత్యాధునిక ఫైర్ స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ద్వారకా నగర్‌లో రూ. 4.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కె.వి. సబ్ స్టేషన్ పట్టణంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని మంత్రి తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సబ్ స్టేషన్‌ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. దీని ద్వారా స్థానిక గృహ మరియు వాణిజ్య వినియోగదారులకు మెరుగైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, %చీ.న్యా%. కాలనీ ప్రాంగణంలో రూ. 6.73 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న 33/11 కె.వి. సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ కూడా ప్రాంతీయ విద్యుత్ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో నిర్మించబడుతుందని, ఇది విద్యుత్ ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుందని ఆయన తెలిపారు. ఈ రెండు సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తయితే అద్దంకి పట్టణంలో విద్యుత్ సమస్యలు గణనీయంగా తగ్గుముఖం పడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్ సింగరకొండ రోడ్డులో రూ. 2.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ఫైర్ స్టేషన్ నిర్మాణానికి కూడా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని



మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం అందించడానికి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఫైర్ స్టేషన్ ఎంతో అవసరమని అన్నారు. కొత్త ఫైర్ స్టేషన్‌లో ఆధునిక అగ్నిమాపక యంత్రాలు మరియు ఇతర పరికరాలు అందుబాటులో ఉంటాయని, శిక్షణ పొందిన సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ ఫైర్ స్టేషన్ అందుబాటులోకి వస్తే అగ్ని ప్రమాదాల వల్ల జరిగే నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలతో అద్దంకి పట్టణంలో విద్యుత్ మరియు అగ్నిమాపక రంగాల్లో కొత్త శకం ప్రారంభమవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అంతా ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి స్థానిక ప్రజల సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు మరియు వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మొత్తం మీద ఈ రోజు అద్దంకి పట్టణానికి ఒక ముఖ్యమైన రోజుగా చెప్పుకోవచ్చు, ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఒకేసారి పలు కీలకమైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో స్థానిక





ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# సమాజాన్ని సరిదిద్దిన మహానుభావుడు బసవేశ్వరుడు

◆ **బసవేశ్వరుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, ఏప్రిల్ 30 : నవభూమి** సమాజాన్ని సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టిన మహానుభావుడు బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బసవేశ్వరుడు 894వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు బసవేశ్వరుడు పుట్టినరోజు అని, ఆయన కవి, ఫిలాసఫర్, గురువుగా, సాంఘిక సంస్కర్తగా కీర్తింపబడ్డారన్నారు. తాను దావణగిరి జిల్లాలో అనుభవ మంటప ఇంటర్మీడియట్ స్కూల్లో చదివానని, దానిని ఆయన మొదలుపెట్టారని, కులాలు, ధర్మాలకు అతీతంగా ఏర్పాటు చేశారన్నారు. సమాజం గురించి, మనిషి జీవితం అంటే ఏమిటి, ఏమి సాధిస్తే శాంతిని పొందుతారని ఆలోచిస్తారని అందరిని మతాలకు తీసుకురావడం జరిగిందన్నారు. బసవేశ్వరుడు ఉత్తర కర్ణాటకలో ఇంటింటి, ఊరూరు పర్యటన చేస్తూ సమాజాన్ని చూస్తూ సమాజాన్ని సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టిన మహానుభావుడు అన్నారు. ఆయనని మనిషి రూపంలో ఉన్న దేవుడిగా పూజిస్తారన్నారు. బసవేశ్వరుడు చెప్పింది డా.బి.ఆర్ అంబేద్కర్ చేశారన్నారు. కర్ణాటకలో బుద్ధ, బసవ, అంబేద్కర్ పేరుతో కాలనీలు ఉంటాయని, ఇళ్లల్లో వారి ఫోటోలు ఉంటాయని, వారు ముగ్గురు మహాత్ములు సమాజాన్ని సరిదిద్దే కార్యక్రమంలో పెద్ద కృషి చేశారన్నారు. ఆయన వేలాది రచనలు (వచనలు) చేశారని, అందులో చిన్నప్పటి నుంచి నేర్చుకోవాల్సిన వచనాలు ఉన్నాయని, "దొంగతనం చేయవద్దు, ఇంకొకరికి హాని కలిగించవద్దు, అబద్ధం చెప్పవద్దు, తన గురించి పొగడవద్దు, ఇంకొకరిని కించపరిచి మాట్లాడవద్దు, ఇంత చేస్తే చాలు నీ అంతరంగం పరిశుభ్రంగా ఉంటుందని" ఆయన బోధించారన్నారు. సమాజంలో ఉన్న వివిధ ఆలోచనలను ధ్వంసం చేస్తూ అందరూ సమానమని పెద్ద ఉద్యమం చేసిన మహా వ్యక్తి బసవేశ్వరుడు అన్నారు. తాను పనిలో దేవుడిని చూస్తానని, బసవేశ్వరుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలవాలని, సమ సమాజ స్థాపనకు ఆయన చూపించిన బాటలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సిఈఓ





రామచంద్ర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఐ%డ%పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరి దేవి, వసంతలత, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, వీరశైవ లింగాయత్ నాయకులు రాజు, సతీష్, మల్లికార్జున, ఈశ్వర్ ప్రసాద్, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది జిలాన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దేవీ అమ్మవారి ఆలయ బ్రహ్మ రంధ్రం మూసివేత



**మాడుగుల ఏప్రిల్ 30 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక శ్రీ దేవీ అమ్మవారి ఆలయం గర్భ గుడి పై నూతనంగా నిర్మిస్తున్న గోపురం బ్రహ్మ రంధ్రం మూసివేత కార్యక్రమం బుధవారం నిరభించారు.ఆలయ ప్రధాన అర్చకులు సున్నావాసు ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ బ్రహ్మ రంధ్రంలో నవధాన్యాలు , పంచలోహాలు , పగడం , ముత్యం , రాగి కనిలు వంటివి ముహూర్తం ప్రకారం వేసి మూసి వేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ గౌరవ అధ్యక్షులు శ్రీనాధు శ్రీనివాసరావు , అధ్యక్షుడు ఎస్వీ కొండలరావు ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ 16 మందితో ఏర్పాటు




**అమలాపురం. ఏప్రిల్30.( నవ భూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ కమిటీలో 16 మందికి తాజాగా ప్రాతినిధ్యం కల్పించామని జిల్లా అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు తెలిపారు మామిడికుదురు మండలం నగరంలో బుధవారం జరిగిన కాంగ్రెస్ సమావేశంలో కమిటీ ప్రతినిధులకు నియామకపు ఉత్తర్వులు అందించారు ఏడుగురు జిల్లా ఉపాధ్యక్షుడు 8 మంది ప్రధాన కార్యదర్శులు ఒక జిల్లా కార్యదర్శిని నూతనంగా నియమించమన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆరిఫ్. సుభాషిని. ప్రసన్న కుమార్. మండల అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోల సంఘ జిల్లా అధ్యక్షునిగా కృష్ణమోహన్



**అమలాపురం ఏప్రిల్30 (నవభూమిప్రతినిధి)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎంపిడిఓ ల సంఘం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షునిగా అల్లవరం ఎంపీడీవో బి.ఎస్. ఎస్.ఎస్ కృష్ణ మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆంధ్ర ప్రదేశ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం డా.బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక అమలాపురం కలెక్టరేట్ వద్దబుధవారం జరిగింది.నూతనకార్యవర్గం: అధ్యక్షులు: బి ఎస్ ఎస్ ఎస్ కృష్ణ మోహన్ ( అల్లవరం) ఉపాధ్యక్షులు: కె సత్య నారాయణ మూర్తి ( మండపేట) ప్రధాన కార్యదర్శి: కె వి.ప్రసాద్ ( పి.గన్నవరం) కోశాధికారిబీ బి కె ఎస్ ఎస్ వి రామన్ ( ఆత్రేయపురం) ఆర్గనైజింగ్ కార్యదర్శి: కె వెంకటేశ్వర రావు ( మామిడి కుదురు(మహిళా కార్యదర్శి: కె పద్మజ్యోతి( రామచంద్ర పురం) జాయింట్ సెక్రెటరీ: ఎస్ వి చలం( కాట్రేని కోన) లను నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. ఎంపీడీవో ల సంఘ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన కృష్ణ మోహన్ ను, నూతన కార్యవర్గం ను జిల్లా అధికారులు అభినందించారు.

# సిగ్నల్స్ నిల్.. సేవలు డల్

**రణస్థలం, (నవభూమిప్రతినిధి):** జిల్లాలో ఫైబర్ నెట్ సేవలు అస్తవ్యస్తంగా మారాయి. ప్రభుత్వం ఇంటింటికీ నాణ్యమైన ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నట్టు చెబుతోంది. క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేదు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ ఫైబర్ నిర్వీర్యం అయింది. కూటమి ప్రభుత్వం గాడిన పెట్టే ప్రయత్నం చేస్తోంది. జిల్లాలో మాత్రం మెరుగుపడడం లేదు. జిల్లాలో గృహాలకు సంబంధించి 20 వేల ఫైబర్ నెట్ కనెక్షన్లు ఉన్నాయి. సచివాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి మరో 2 వేల వరకూ సర్వీసులు ఉన్నాయి. అయితే వాటికి కూడా నిరంతరాయంగా సేవలు అందించడంలో ఏపీ ఫైబర్ నెట్ పూర్తిగా విఫలమవుతోంది. దీంతో వినియోగదారులు విసిగిపోయి ప్రైవేటు నెట్‌వర్కులను ఆశ్రయించాల్సి వస్తోంది. దాదాపు అన్ని పట్టణాలు, మునిసిపాలిటీల్లో ఏపీ ఫైబర్ నెట్ సేవలు తగ్గుముఖం పడుతున్నాయి. జియో, ఎయిర్‌టెల్ వంటి ప్రైవేట్ సంస్థల కనెక్షన్లు పెరుగుతున్నాయి.2017లో ఏర్పాటు..ఇంటర్నెట్, కేబుల్, ల్యాండ్ ఫోన్..ఇలా మూడు రకాల సేవలను అతి తక్కువ ధరకు ప్రజలకు అందించడమే ధ్యేయంగా 2017లో టీడీపీ ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్‌ను ప్రారంభించింది. వాస్తవానికి ఈ మూడు సేవలను విడివిడిగా సర్వీస్ ప్రొవైడర్లు అందించేవారు. అందుకే ఈ మూడు రకాల సేవలను ఫైబర్ నెట్ ద్వారా అందించడం ద్వారా కుటుంబాలకు స్వాంతన చేకూర్చవచ్చని అప్పటి సీఎం చంద్రబాబు భావించారు. విద్యుత్ శాఖతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా హైస్పీడ్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,449 విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ స్తంభాలను ఉపయోగించుకొని 24 కిలోమీటర్ల మేర కేబుల్ లైన్‌ను ఏర్పాటు చేశారు. రూ.149కే బేసిక్ ప్లాన్ అందుబాటులోకి తేవడంతో అనతికాలంలో ఏపీ ఫైబర్ నెట్ సేవలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. అయితే ఏపీ ఫైబర్ నెట్‌తో తమ కేబుల్ వ్యవస్థ ఎక్కడ దెబ్బతింటుందోనని ఆపరేటర్లు ఆందోళన చెందారు. ఏపీ ఫైబర్ నెట్ కనెక్షన్ల పట్ల విముఖత చూపారు. అందుకే పట్టణాలు, సమీప గ్రామాలకే ఏపీ ఫైబర్ నెట్ పరిమితం అయ్యింది. ఆపై 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ బేసిక్ ప్లాన్‌ను రూ.149 నుంచి ఏకంగా రూ.350కు పెంచింది. పైగా ఫైబర్ నెట్ నిర్వహణను గాలికి వదిలేయడంతో సేవలకు అంతరాయం కలిగింది. ఆపై వినియోగదారుల సంఖ్య తగ్గింది. జిల్లాలో 2020 నాటికి 50 వేల వరకూ కనెక్షన్లు ఉండగా.. 2024 నాటికి వచ్చేసరికి 20 వేలకు పడిపోయాయి.గణనీయంగా తగ్గిన కనెక్షన్లు..2019లో వైసీపీ అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల కనెక్షన్లు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి 4.95 లక్షలకు తగ్గుముఖం పట్టినట్టు సదరు సంస్థ అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి ఏపీ ఫైబర్ నెట్ టారిఫ్ ధరలు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయి. రూ.349కు సంబంధించి ప్రైవేటు సంస్థలతో పోల్చుకుంటే తక్కువే. 100 ఎంబీబీఎస్ నెట్ స్పీడు ఉంటేనే సేవలు సాధ్యమయ్యేది. కానీ ఏపీ ఫైబర్ నెట్‌కు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. నెట్ వర్క్ సక్రమంగా ఉండడం లేదు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విస్తరించే పనులేవీ చేయలేదు. కేవలం టీడీపీ ప్రభుత్వం, చంద్రబాబు ప్రవేశపెట్టారన్న కోపంతోనే నిర్లక్ష్యంగా విడిచిపెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గాడిన పెట్టే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఒక వైపు నెట్ వర్క్ పెంచడం, సాంకేతిక సమస్యలు తగ్గించడం, రూ.149 బేసిక్ ప్లాన్‌ను తిరిగి ప్రవేశపెట్టేందుకు నిర్ణయించడంతో ఏపీ ఫైబర్ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందన్న నమ్మకం కలుగుతోంది. జిల్లాలో మాత్రం వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించడంతో నెట్‌వర్క్ సమస్యలపై దృష్టిపెట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.నిర్వహణ సరిగా లేదు ఇంటర్నెట్, కేబుల్, ల్యాండ్ ఫోన్ సౌకర్యం కలుగుతుందని చెప్పి ఏపీ ఫైబర్ నెట్ కనెక్షన్ తీసుకున్నాం. రూ.149 బేసిక్ ప్లాన్‌ను రూ.350కు పెంచారు. ఆపై నిర్వహణ సరిగా లేదు. నెట్‌వర్క్ సదుపాయం పూర్తిగా పడిపోయింది. దీంతో ఇప్పుడు సేవలు నిలిచిపోతాయో తెలియడం లేదు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొండాపురం, (నవభూమి) :** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నాగప్రసాద్ తెలిపారు. మంగళవారం ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలందరికి చేరువ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారుల ను కోరారు. ఎంఈవో రామయ్య మాట్లాడుతూ పాఠశాల మరమ్మతులకు సంబంధించి జూలై తర్వాత ప్రభుత్వం నిధులు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. విద్యుత నాణ్యతను మెరుగుపరిచేందుకు గ్రామాలలో త్రీఫేస్ కింద విద్యుత సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని ఇందుకు సంబంధించిన పనులు మండలంలో మొదలవుతాయని ఏఈ రామకృష్ణ తెలిపారు. ఉపాధి కింద గ్రామాలలో నీటితొట్టెలు ఏర్పాటు చేసుకోవచ్చని ఏపీవో వెంకటలక్ష్మి తెలిపారు. గొర్రెలు, పొట్టెళ్లు, నాటుకోళ్ల పెంపకం యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని పశువైద్యా?ధికారి రాజశేఖ రరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు ఎంపీటీసీ రామమునిరెడ్డి, చామలూరు సర్పంచ రాఘవేంద్రారెడ్డి, ఏవో ఏవీరామాంజులరెడ్డి, హౌసింగ్ ఏఈ గురురాజ ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విధానాలే దేశానికి శరణ్యం



**అమలాపురం. ఏప్రిల్30.( నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ విధానాలు దేశానికి శరణ్య మని మాజీ మంత్రి వైసిపి ప్రతినిధి పినిపె విశ్వరూప్ పేర్కొన్నారు.అమలాపురం నియోజకవర్గం గొడితిప్ప లో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా బి.ఆర్ అంబెద్కర్ నూతన విగ్రహాన్నీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించిన మహామేధావిని ప్రపంచదేశాలన్ని కొనియాడు తున్నాయన్నారు.మనదేశంలో అంబేద్కర్ మేధాశక్తిని విజ్ఞానవంతులు అవగాహన చేసుకొన్నప్పుడే మనదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నియోజకవర్గం ఇంచార్జ్ పి..శ్రీకాంత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్ టి యస్ ఎన్ మూర్తి నాతి శీను చింత రామకృష్ణ పేరూరు గ్రామ సర్పంచ్ అరుణ గుమ్మళ్ళ సురేష్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షురాలి హక్కులకు భంగం కలిగించడం హేయమైన చర్య: కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు



**అమలాపురం . ఏప్రియల్30.( నవభూమి ప్రతినిధి)** అమరావతి రాజధాని ప్రాంతంలో పర్యటన చెయ్యడానికి వెళుతున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి హక్కులకు భంగం కలిగిస్తు గృహ నిర్బంధం చేయడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు తీవ్ర గా ఖండించారు ప్రజాస్వామ్యం లో ఎవరైనా, ఎక్కడకు అయినా వెళ్లే హక్కు ఉందని దుర్మార్గం గా పోలీసులు మహిళ అని చూడకుండా పిసిసి అధ్యక్షురాలుని బలవంతం గా గెంటడం పట్ల తీవ్ర%శీ% గా ఖండిస్తున్నట్లు కామన పేర్కొన్నారు . ఆమెకు ఏదైనా హాని జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని కామన హెచ్చరిచారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను నేతలను అణచి వేయాలని ప్రభుత్వం చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకో బోమని కామన హెచ్చరించారు.

# ముప్పలనేనీస్ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ ప్రారంభించిన వేగేశన

**బాపట్ల - నవభూమి :** బాపట్ల సూర్యలంక బీచ్ రోడ్డులో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన నూతన ముప్పలనేనీస్ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ ను బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్, నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బీజేపి మాజీ జిల్లా అధ్యక్షుడుయార్లగడ్డ లక్ష్మీ నారాయణ,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# నేడు సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**మర్రిపాడు, (నవభూమి)** ఆత్మకూరు లో పెన్షన్ల పంపిణీ పలు అభివృద్ధి కార్యక్రమాలకి ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు జనార్ధన్ నాయడు ఆధ్వర్యంలో కార్యక్రమనికి విజయవంతం చేయాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఆత్మకూరులో సీఎం పర్యటిస్తారని ఆయన అన్నారు.ఆత్మకూరు బీసీ బాలికల గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు చేరుకుని అక్కడి నుంచి నేరుగా 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎం ఎస్ ఎం ఇ పార్కుకు సీఎం చేరుకుంటారని, అక్కడ పైలాన్ ఆవిష్కరణ అనంతరం బస్సులో ఎం ఎస్ ఎం ఈ పార్కును సందర్శిస్తారని చెప్పారు. అక్కడ నుంచి నెల్లూరు పాలెం సమీపంలోని గిరిజన కాలనీ లేదా బీసీ కాలనీకి చేరుకుని నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను సీఎం అందిస్తారని ఆ కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని, వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం తరఫున ఆలోచన చేస్తారని చెప్పారు. కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని నారంపేట ఎమ్మెస్ ఎం ఈ పార్క్ నుంచి పింఛన్లు పంపిణీ చేసే కాలనీకి మధ్యలో ఎక్కడైనా భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తూ ఉంటే వారితో సీఎం నేరుగా మాట్లాడతారని, వారి యోగక్షేమాలు తెలుసుకుని వారికి మరింత మెరుగైన సంక్షేమం అందించేందుకు కృషి చేస్తారని చెప్పారు. అనంతరం ఆత్మకూరు జిల్లా స్థాయి ఆసుపత్రిని సీఎం సందర్శించి రోగులతో మాట్లాడతారని ప్రస్తుతం ఉన్న వంద పడకల ఆసుపత్రిని 150 పడకు పెంచుతూ గతంలో ఉత్తర్వులు ఇవ్వగా నేడు సీఎం గారు అదనపు భవన నిర్మాణానికి 16 కోట్లు మంజూరు చేస్తూ ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణమండపం సమీపంలో ఎంపిక చేసిన ప్రైవేట్ లేఔట్ స్థలంలో ఏర్పాటుచేసిన ప్రజా వేదికలో సీఎం పాల్గొంటారని చెప్పారు. చివరిగా బీసీ రెసిడెన్షియల్ కళాశాల భోజన శాల సమీపంలో ఏర్పాటుచేసిన వేదిక వద్ద కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశమై పార్టీ బలోపేతానికి కార్యకర్తల సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. సుమారు 300 మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

# మీ సేవలు అమూల్యం

- **పదవీవిరమణ మహోత్సవంలో పాల్గొన్న జిల్లాకలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**
- **జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**





**అనంతపురం, ఏప్రిల్ 30 నవభూమి** పదవీ విరమణ పొందిన అధికారులు, ఉద్యోగుల సేవలు అమూల్యమైనవని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కొనియాడారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బుధవారం సాయంత్రం పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నిరోజులు ప్రభుత్వానికి సేవ చేస్తూ ఈరోజు పదవీ విరమణ చేస్తున్న అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య జిల్లాలో పెన్షన్ల పంపిణీ, ఇతర కార్యక్రమాల అమలులో చాలా చక్కగా పనిచేశారని, డిఆర్డిఏ పిడికి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టరేట్ భూ పరిపాలన తహసిల్దార్ నారాయణస్వామి బాగా పని చేశారని, సామూహికంగా నిర్వహించిన పదవీ విరమణ మహోత్సవం జీవితకాలం గుర్తించుకునే అరుదైన కార్యక్రమం అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ ఆరోగ్యం బాగుండాలని, వారంతా వారి అలవాట్లు, కుటుంబ సభ్యుల పట్ల నిర్వర్తించాల్సిన కర్తవ్యాలను నెరవేర్చుకోవాలని, భవిష్యత్తులో మీ కుటుంబానికి, మీ పిల్లలకు సహకారంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు.పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం.. శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేత :ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, కలెక్టరేట్ భూ పరిపాలన తహసిల్దార్ నారాయణస్వామి, తదితర 9 మంది అధికారులు, ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారందరికీ శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేశారు. అందించిన మొక్కను జాగ్రత్తగా నాటాలని, ప్రతిరోజు నీరు పోయాలని, దానిని పెరిగి పెద్దయ్యే వరకు సంరక్షించాలని సూచించారు. ఇది నేను పదవీ విరమణ పొందిన రోజున నాటిన మొక్క, దీనిని నేను సంరక్షిస్తాను అని ప్రతిజ్ఞ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వారితో గ్రూప్ ఫోటో దిగారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరి దేవి, రియజుద్దీన్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, వివిధ శాఖల అధికారులు, పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఆర్టీసీ ఉద్యోగుల దీక్షలు

**రాయచోటి నవభూమి:** నేషనల్ మజ్దూర్ యూనియన అసోసియేషన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాయచోటి డిపో ఎదుట మంగళవారం రెండవ రోజు కూడా ఆర్టీసీ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎనఎంయూ రీజనల్ అధ్యక్షుడు ఎంఎనరావు, కార్యదర్శి పీఎసఎం రాజు డిపో ఎదుట రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. రెండవ రోజు రిలే నిరాహార దీక్షల్లో ఉద్యోగులు ఎం. రెడ్డెప్ప, సుధాకర్, హరినాథ, ఎంహెచనాయుడు పాల్గొన్నారు. అనంతరం నేషనల్ మజ్దూర్యూనిటీ అసోషియేషన రీజనల్ నాయకులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గతంలో అనేక దఫాలుగా ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు, ధర్నా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం రాకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంఆ రిలే నిరాహార దీక్షల కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రీజనల్ నాయకులు సీవీ రమణ, ఎంఎస్ ప్రసాద్, టీ. రామాంజులు, డిపో నాయకులు ఆర్వీ గోపాల్, డీఎస్ వాసులు పాల్గొన్నారు.

**రిలే నిరాహార దీక్షలో ఆర్టీసీ ఉద్యోగులు**

**రాజంపేట:** ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాజంపేట ఆర్టీసీ డిపో ఎదుట ఎస్ఎంయూ ఆధ్వర్యంలో రెండో రోజైన మంగళవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి రమణ, గ్యారేజి కార్యదర్శి దేవరాజులు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, సర్క్యులర్ 1/2019 అమలు చేయాలన్నారు.

అక్రమ సస్పెన ఆపాలని, గ్యారేజ్ సమస్యలు పరిష్కరించాలన్నారు. అనారోగ్య సెలవుకు పూర్తి వేతనం చెల్లించాలని, లైట్ ఔట్ అలెవన్స 400 రూపాయలు వెంటనే చెల్లించాలన్నారు. పారదర్శకమైన ట్రాన్సఫర్లు పాలసీ అమలు చేయాలని, ఉద్యోగుల విశ్రాంత దంపతులకు సూపర్ లగ్జరీ బస్సుల్లో అనుమతించాలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, మహిళా ఉద్యోగులకు చైల్డ్కేర్ లీవులు తక్షణమే మంజూరు చేయాలని, ఇంకా ఉన్న సమస్యలపై ప్రత్యేక నినాదాలు చేస్తు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్యారేజి అధ్యక్షుడు గోపాల్, డిపో ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య, ఈశ్వరి, జాయింట్ సెక్రటరి సుబ్బయ్య, ఆర్వీ భాస్కర్, శంకరయ్య, కుమారితో పాటు గ్యారేజ్ డిపో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం

**మంత్రులు కొలుసు,అనగాని, గొట్టిపాటి**





**బాపట్ల - నవభూమి :** మే 2వ తేదీన అమరావతి పునః ప్రారంభోత్సవం సందర్భంగా జరగనున్న ప్రధాని మోదీ సభకు ఏర్పాట్లపై తాడేపల్లిలో బాపట్ల జిల్లా ఇంఛార్జీ మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా మంత్రులు అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ,బాపట్ల జిల్లా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ బాబు, ఎంపీ టి. క్రిష్ణప్రసాద్, పర్చూరు,వేమూరు, బాపట్ల, చీరాల ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు,నక్కా ఆనందబాబు, వేగేశన నరేంద్రవర్మ, మాలకొండయ్య, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్బాబుతో పాటు కూటమి ముఖ్యనేతలతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ సభకు విజయవంతం కోసం బాపట్ల జిల్లా నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని చర్చించారు.. సభకు వచ్చే ప్రజలకు రవాణా, ఆహారం, మంచినీరు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పార్టీ నాయకులు ,కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలనికోరారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు, ఆమంచి స్వాములు తదితరులున్నారు.

# డ్వాక్రా రుణాలకు ముడుపులు అడుగుతున్నారు



**పోరుమామిళ్ల, నవభూమి :** ప్రస్తుతం డ్వాక్రా రుణాలకు సిఫారసు చేయమని యానిమేటరును అడిగితే తనకు ముడుపులు ఇస్తేనే చేస్తానని డిమాండ్ చేసిందని పోరుమామిళ్ల చిందా నంద నగర్కు చెందిన చామంతి గ్రూపు సభ్యులు ఆరోపించారు. ఆమేరకు యాని మేటరుపై జిల్లా ప్రాజెక్టు డైరెక్టరుకు ఫిర్యా దు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా చామంతి గ్రూపు సభ్యులు మాట్లా డుతూ గత 20 ఏళ్ల నుంచి పొదుపు డబ్బులు బ్యాం కులో కడుతున్నారని, ప్రస్తుతం ఐదు నెలలు అవుతుందని, లోను తీరిపోయి మరలా రుణం కోసం యానిమేటరును అడిగితే రూ.2వేలు ఇస్తారా, రూ.3వేలు ఇస్తారా అని డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు. కాగా మంగళవారం బ్యాంకు వద్దకు పోయి అధికారులను అడిగితే ఆమె పైలే పెట్టలేదని తెలియజేశారన్నారు. తమకు బ్యాంకు రుణాలు ఇప్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

**రాయచోటి, నవభూమి:** టిడ్కో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన రాయచోటి మండల పరిధిలోని సుండుపల్లె రోడ్డులో గల క స్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ఎదురుగా నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లను పరిశీలించా రు. అనరంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంత పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం టిడ్కో ఇళ్ల ను మంజూరు చేసిందన్నారు. పెండింగ్లో ఉన్న ఇళ్లపనులను త్వరగా పూర్తి చేయించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. టిడ్కోలో రోడ్డు పను లు, డ్రైనేజీ, విద్యుత, నీటి సౌకర్యం వంటి మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో పేదలకు నిర్మిస్తున్న టిడ్కో ఇళ్ల నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షులు అనుంపల్లి రాంప్రసాద్రెడ్డి, టీడీపీ నాయకులు శివారెడ్డి, రామచంద్ర, విష్ణువర్ధనరెడ్డి, దిగువ అబ్బవరం, శిబ్యాల గ్రామాల నాయకులు, హౌసింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

